A.P. 02 T

# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2017 2018

## PRINCIPLES OF VALUATION

FIRST LANGUAGE, TELUGU PAPER - II

## ప్రథమభాష : తెలుగు పేపర్ - II

**సాధారణ సూచనలు:**

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✔) తోను, కానిచో (✗) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, పద్యపూరణ-భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్ఠంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజివారీ, మార్కులను కుండలీకరణ (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజివారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....



Scanned by CamScanner

## పార్టు – ఎ

**I.** అవగాహన – ప్రతిస్పందన (12 మా)

**అ.** క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. 4 మా

క్రమంగా వ్రాసిన ఒక్కొక్క వాక్యానికి 1 మా.

సూచన : సరియైన క్రమంలో ఒకటి నుండి నాలుగు స్థానాలలో అమర్చిన ప్రతి వాక్యానికి 1 మార్కు ఇవ్వవలెను. 4 × 1 = 4 మా

ఆ) భరతుని అభ్యర్థన మేరకు శ్రీరాముడు పాదుకలను అనుగ్రహించాడు.

అ) మారీచుడు బంగారులేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.

ఈ) కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయారు.

ఇ) హనుమంతుడు తాను శ్రీరామదూతనని సీతకు చెప్పుకున్నాడు.

**ఆ.** ఈ క్రింది పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 మా

సూచన : పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సరియగు సమాధానాలు ఒక్క వాక్యము / పదములో రాసిన మార్కు ఇవ్వవలెను. 4 × 1 = 4 మా

ఎప్పుడు తప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సర్పంబు పడగనీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ !



Scanned by CamScanner

ప్రశ్నలు:

2. ఈ పద్యమునకు మకుటం ఏది ?

జ: సుమతీ

3. ఎవరిని కొలువకూడదు ?

జ: ఎప్పుడు తప్పులు వెదికేవారిని కొలువకూడదు.

4. పద్యంలో కప్ప ఎవరి నీడలో ఉన్నట్లు చెప్పారు ?

జ: సర్పంబు / పాము పడగ నీడలో

5. పై పద్యానికి శీర్షిక పెట్టండి.

జ: మంచివారితో స్నేహం చేయాలి.

తగిన శీర్షిక ఏది పెట్టినను మార్కులు ఇవ్వవచ్చు.

ఇ. ఈ క్రింది పేరా చదివి ప్రశ్నలకు తగిన సమాధానాలు వ్రాయండి. 2 మా

సూచన : ఇచ్చిన పేరా చదివి సరియైన సమాధానాలు రాసినచో $4 \times 1/2 = 2$ మా

6. పొదుపు లేని మానవుణ్ణి దేనితో పోల్చారు ?

జ: దారం తెగిన గాలిపటంతో పోల్చారు.

7. అప్పు చేయడం వలన దేనిని కోల్పోతాము ?

జ: వ్యక్తిత్వాన్ని కోల్పోతాము.

8. ఏయే విషయాల్లో పొదుపు పాటించాలి ?

జ: ధనం, జలం, భాషణం, మొదలగు వాటిలో పొదుపు పాటించాలి.

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

జ: అర్థవంతమైన ప్రశ్న ఏదైనను వ్రాసిన మార్కు ఇవ్వవచ్చు.



Scanned by CamScanner

A.P.

ఈ. ఈ దిగువ సంభాషణను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 మా

సూచన : ప్రకటనను చదివి సరియైన జవాబులు రాసినచో $4 \times {}^1/_2 = 2$ మా

10. వర్షాలు ఎందుకు కురవడం లేదు ?

జ: అడవులను నాశనం చేయడం వలన వర్షాలు కురవడం లేదు.

11. రోగాలు ఎందువల్ల వస్తున్నాయి ?

జ: జనం పెరగడం, కాలుష్యం, కరువు వలన రోగాలు వస్తున్నాయి.

12. ఇందులోని వినాదం రాయండి.

జ: పర్యావరణ–పరిరక్షణ అందరి బాధ్యత.

13. పై సంభాషణను అనుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి.

జ: సరియైన ప్రశ్న ఏది తయారుచేసినను మార్కు ఇవ్వవచ్చు.

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత 18 మా

సూచన: 14–16 ప్రశ్నలకు సమాధానాలు క్రింద ఇచ్చిన అంశముల వంటివి

ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.

అ. అన్ని ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయాలి. $2 \times 2 = 4$ మా

సూచన: 14–15 వరకు ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.

| | | |
|---|---|---|
| విషయమునకు | 1మార్కు | 2 మా |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మార్కు | |

14. "భరతుని" పాత్ర స్వభావాన్ని రాయండి.

జ: 1. భరతుడు కైక కుమారుడు. సుగుణశీలి. తనకు రాజ్యాధికారం అప్పగించేందుకు శ్రీరాముడిని వనవాసాలకు పంపిన తల్లి నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మతత్పరుడు.



Scanned by CamScanner

2. శ్రీరాముడే రాజ్యపాలనకు అర్హుడని భావించి రాజ్యాన్ని చేపట్టవలసినదిగా శ్రీరాముడిని ప్రాధేయపడిన సహృదయుడు. రాముడిపట్ల అపారప్రేమాభిమానాలు కలవాడు.

3. తండ్రి మాటను జవదాటలేనని, రాజ్యాన్ని చేపట్టలేనని పల్కిన రాముడిని "పాదుకలను అనుగ్రహించమని" కోరిన వినయశీలి.

4. పదునాలుగేండ్లు రాముని వలే తానూ వనవాస నియమాలు పాటిస్తూ జడలు ధరించి నారచీరలు కట్టుకొన్న నిస్వార్థపరుడు.

సోదరప్రేమతో రాజ్యాన్ని తృణప్రాయంగా భావించి ఆదర్శ సోదరప్రేమను లోకానికి చాటిన భరతుడు అభినందనీయుడు, ఆదర్శవంతుడు.

15. "ఏ దేశంలోనైనా భార్య దొరకవచ్చు. బంధువులు దొరకవచ్చు. కానీ లక్ష్మణుని వంటి తమ్ముడు దొరకడు" అన్న శ్రీరాముని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?

జ: రావణుడు ప్రయోగించిన "శక్తి" అనే ఆయుధం కారణంగా నేలకూలిన లక్ష్మణుడిని చూసి విలవిలలాడిపోతూ శ్రీరాముడు అన్నమాటలివి.

ఈ మాటలు రామలక్ష్మణులకు గల అనుబంధాన్ని సోదరప్రేమను చాటుతున్నాయి. అన్నకోసం అన్ని సుఖాలు వదులుకొని అడవులకు వచ్చినవాడు లక్ష్మణుడు. అతడు లేనిదే తాను జీవించలేనని భావించినందున రాముడు ఈ మాటలు అన్నాడు. ఇవి రాముడికి లక్ష్మణునిపై గల ప్రేమాభిమానాలను సూచిస్తున్నాయి. శ్రీరామునికి లక్ష్మణుడు తలలోని నాలుకలాంటివాడని, ఆరోప్రాణమని ఈ మాటల ద్వారా నేను గ్రహించాను. లక్ష్మణుడి వంటి సోదరుడు ఎవరికీ దొరకడని గ్రహించాను.

ఈ. క్రింది ప్రశ్నలలో పది లేదా పన్నెండు వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయాలి. 1 × 4 = 4 మా

సూచన: ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసినను క్రింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వవలెను.

| | | |
|---|---|---|
| విషయమునకు | 2 మా | 4 మా |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా | |
| పదజాలమునకు | 1 మా | |



Scanned by CamScanner

**16. శ్రీరామ సుగ్రీవుల మైత్రి జరిగిన తీరును వివరించండి.**

జ: 1. సీతాన్వేషణలో భాగంగా ఋష్యమూక పర్వత ప్రాంతానికి చేరుకొన్న రామలక్ష్మణులను చూసి వాలి పంపిన వీరులని భయపడిన సుగ్రీవుడు హనుమంతుడిని పంపి వివరాలు తెలుసుకొమ్మని కోరాడు.

2. సన్యాసిరూపంలో వెళ్ళిన హనుమంతుడు రామలక్ష్మణుల రూపలావణ్యాలను పొగిడి పరిచయం కోరాడు. మౌనముద్ర దాల్చిన రామలక్ష్మణులకు తన వివరాలు తెల్పి సుగ్రీవుడు పంపగా వచ్చినట్లు చెప్పాడు.

3. సుగ్రీవుని గుణగణాలు తెల్పి, అన్నయైన వాలి అతడికి చేసిన అన్యాయాన్ని చెప్పి, రక్షణ కోసం సుగ్రీవుడు జాగ్రత్త పడుతున్నాడని వివరించాడు.

4. సుగ్రీవుడు మీ స్నేహాన్ని కోరుతున్నాడని చాకచాక్యంగా చెప్పాడు. విషయాన్ని చెప్పే పద్ధతిలో ఎంతో నేర్పు ప్రదర్శించాడు. హనుమంతుని మాట తీరు శ్రీరాముడిని ఎంతగానో ఆకట్టుకొంది.

5. శ్రీరాముడు హనుమంతుణ్ణి ప్రశంసిస్తూ మాట్లాడి తమ వృత్తాంతం చెప్పవలసినదిగా లక్ష్మణుణ్ణి ఆదేశించాడు. లక్ష్మణుడు శ్రీరాముని ఆదేశాన్ని అనుసరించి తమ వృత్తాంతం హనుమంతుడికి తెల్పి సుగ్రీవుని సహాయం కావాలని కోరాడు.

6. సన్యాసి రూపం వదిలి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకొని ఋష్యమూక పర్వతానికి చేరిన హనుమంతుడు ప్రాణభయంతో మలయగిరికి చేరిన సుగ్రీవుణ్ణి పిలుచుకు వచ్చాడు. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

**గమనిక: ఇలాంటి అంశాలను వేటినా రాసినా మార్కులు ఇవ్వవలెను.**

**(లేదా)**

**"రామాయణం భారతీయులకు ఒక ఆచరణీయ గ్రంథం" వివరించండి.**

జ: 1. మానవ జీవితాలను సంస్కరించగల మహాకావ్యం రామాయణం. ఇది మానవ హృదయాల నుండి ఎప్పటికీ చెరిగిపోని కథ.

2. అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి–శిష్యానురక్తి, స్నేహఫలం–ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం, జీవకారుణ్య భావన–ప్రకృతి లాలన. ఇలా జీవన పార్శ్వాలనెన్నింటినో పట్టి చూపిస్తుంది రామాయణం.



Scanned by CamScanner

3. రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే. రామాయణం పారాయణ గ్రంథం మాత్రమే కాదు, భారతీయులకు ఒక ఆచరణీయ గ్రంథం కూడ. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో నేర్పుతుంది. చిన్న చిన్న పాత్రల ద్వారా సమున్నత సందేశాన్నిస్తుంది.

4. "రామో విగ్రహవాన్ ధర్మః, సత్యధర్మ పరాక్రమః" అన్న మహితోక్తిని రాక్షసుడైన మారీచుని నోట వాల్మీకి మహర్షి పలికించిన తీరు ప్రశంసనీయం.

5. రాముని వంటి ఆదర్శమూర్తి, రామాయణం వంటి ఆదర్శ కావ్యం "న భూతో న భవిష్యతి". మనిషి ఉన్నంతవరకు రామాయణం ఉంటుంది.

6. ప్రపంచ సాహిత్యంలో ఆదికావ్యం రామయణమే. ఆరుకాండలతో, ఇరవై నాలుగువేల శ్లోకాలతో సంస్కృత భాషలో సాగిన రామాయణ రచన అద్భుతమైనది. ఇందులో విలువలన్నీ ఆచరించదగినవే గనుక ఇది ఆచరణీయ గ్రంథమని చెప్పాలి.

గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వాలి.

ఇ. ఏవేని రెండు ప్రశ్నలకు పది వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి. **2 × 5 = 10 మా**

**సూచన: 17,18 ప్రశ్నలు ఒక్కొక్కదాని నుండి ఒక్కొక్కదానికి సమాధానము రాయవలయును. సరైన సమాధానమునకు తగినవిధంగా మార్కులు ఈయవలెను.**

**17.** **పల్లెటూరులోని ప్రకృతి అందాలను, మానవ సంబంధాలను వివరిస్తూ మీ మిత్రునికి మిత్రురాలికి ఒక లేఖ రాయండి.**

**గమనిక: లేఖారచన యందు పాటించవలసిన ముఖ్యాంశములు**

| | | |
|---|---|---|
| 1. ప్రదేశము మరియు తేదీలకు | 1/2 మా | 5 మా |
| 2. సంబోధనకు | 1/2 మా | |
| 3. సృజనాత్మక విషయమునకు | 3 మా | |
| 4. దిగువ సంబంధ వాచకమునకు | 1/2 మా | |
| 5. చిరునామాకు | 1/2 మా | |

**(లేదా)**



Scanned by CamScanner

స్త్రీలను గౌరవించడాన్ని ప్రోత్సహిస్తూ పదిసూక్తులు రాయండి.

జ: సృజనాత్మకంగా అర్థవంతమైన ఏవేని 10 నినాదాలు వ్రాసినచో ఒక్కొక్కదానికి $^1/_2$ మార్కు చొప్పున $10 \times {}^1/_2 = 5$ మార్కులు ఇవ్వవలెను.

18. మరుగుదొడ్లు నిర్మించి, వినియోగించాలని కోరుతూ ఒక కరపత్రం రాయండి. 5 మా.

| | | |
|---|---|---|
| 1. నినాదం/సూక్తితో ప్రారంభించడం | 1 మా | 5 మా |
| 2. విషయ విశ్లేషణమునకు | 3 మా | |
| 3. ముగింపునకు/దిగువ సంబంధవాచకమునకు | 1 మా | |

(బృందం/సంఘం/ సమూహం)

(లేదా)

మీకు నచ్చిన సన్నివేశాన్ని లేదా ప్రకృతి దృశ్యాన్ని వర్ణిస్తూ వ్యాసం రాయండి.

| | | |
|---|---|---|
| 1. ఉపక్రమమునకు | 1 మా | 5 మా |
| 2. విషయ విశ్లేషణమునకు | 3 మా | |
| 3. ముగింపునకు | 1 మా | |



Scanned by CamScanner

## పార్టు - బి

**III.** భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) **20 × ½ = 10 మా.**

ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటిఎదురుగానున్న కుండలీకరణాలలో ఆ సమాధానం సూచించే అక్షరాన్ని నమోదు చేయండి.

1. **A** – స్త్రీ రత్నాలు ఈ గొప్ప హైందవ భూమిపై తిరిగే పుణ్యదేవతలు.
2. **B** – పరుల సొమ్ము దొంగిలించడం కంటే బిచ్చమెత్తుకోవడం మంచిది.
3. **C** – శివాజీచే యవన దేశ స్త్రీ తల్లిగా భావించబడింది.
4. **A** – బౌద్ధ భిక్షువులు వేలాది దీపాలను వెలిగించారు.
5. **C** – తనకు ఎగరడం తెలుసునని చిత్రగ్రీవం అన్నది.
6. **A** – "నాకు అమరావతి నిర్మాణం ముఖ్యము" అని ముఖ్యమంత్రి అన్నాడు.
7. **A** – గోరంత దీపాలు కొండంత వెలుగునివ్వవు.
8. **B** – శత్రర్థకం
9. **D** – కర్మణి
10. **A** – సందేహార్థకం
11. **C** – నిషేధార్థకం
12. **A** – విధ్యర్థకం B
13. **D** – ఆశ్చర్యార్థకం
14. **B** – ప్రార్థనార్థకం A



Scanned by CamScanner

A.P.

ఈ క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

15. **శ్రీరామరక్ష :** ఎల్లవేళలా వెంట ఉండి కాపాడేది / ఎలాంటి ఆపదలు కలుగనీయనిది అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

16. **కాలధర్మం చెందుట :** తనువు చాలించుట / మరణించుట అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

17. **తునాతునకలు :** ముక్కలు ముక్కలగుట / ఛిన్నాభిన్నమగుట అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

ఈ క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

సొంత వాక్యాలలో అర్థవంతంగా ప్రయోగించిన

18. ఉన్నదంతా ఊడ్చుకుపోవడం

19. పొట్టచేత పట్టుకొను

20. గుండెలు బరువెక్కడం

.................... x....................



Scanned by CamScanner